విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 28 ఆగస్టు 2024 | 8 పేజీలు

ఏపీలో రూ.1,040 కోట్ల పన్ను ఎగవేత

రూ.108 కోట్ల రికవరీ - జులై వరకు 370 అనుమానస్పద వ్యాపార సంస్థలో ఆడిట్ తనిఖీలు

త్వరలో అనంతపురం, కర్నూలులో ఆడిట్ సర్కిల్స్ : ఏపీ సీజీఎస్టీ ఆడిట్ కమిషనర్ ఆనంద్‌కుమార్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ సీజీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ పరిధిలోని అనుమానస్పద వ్యాపార సంస్థల్లో చేపట్టిన ఆడిట్ తనిఖీల్లో రూ. 1,040 కోట్ల పన్ను ఎగవేతను గుర్తించినట్లు ఏపీ సీజీఎస్టీ ఆడిట్ కమిషనర్ పులపాక ఆనంద్‌కుమార్ తెలిపారు.వైజాగ్,గుంటూరు, రాజమండ్రి, నెల్లూరు,తిరుపతి సర్కిళ్ల పరిధిలో ఈ ఏడాది జులై వరకు మొత్తం 370 అనుమానస్పద వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేసి రూ. 108 కోట్లను రికవరీ చేశామన్నారు.తిరుపతిలోని సీజీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు.

2

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

- జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి దినేష్ శ్రీ రంగరాజన్

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి 2500 పెంచాలని, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కామాటి ట్యూటర్ వాచ్‌మెన్, కుక్ పోస్టులు భర్తీచేయాలి ప్రైవేట్ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దుచేయాలన్నారు.

- వార్త ... మెయిన్‌లో

- వివరాలు ... 2లో

వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల

ఆరోగ్యం, చదువు విషయంలో జాగ్రత్త వహించండి

- వసతి గృహాలను అధికారులు తరచూ తనిఖీ చేయాలి: కలెక్టర్

కాణిపాకం బ్రహ్మోత్సవాల నిర్వహణకు

అధికారులు సమన్వయంతో పనిచేయుండి

- ప్రతి భక్తుడు సంతృప్తిగా దర్శనం చేసుకుని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లుచేయాలి :జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: సెప్టెంబర్ 07 నుండి 27 వరకు నిర్వహించనున్న కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి

2

ఆన్‌లైన్ క్విజ్‌ను

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్

డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి : ఆర్బీఐ 90వ వార్షికోత్సవ వేడుకల నేపథ్యంలో ఆర్బీఐ వారు విద్యార్థులకు ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన మరియు ఆర్థిక క్రమశిక్షణపై ఆన్‌లైన్ క్విజ్‌ని మూడు దశలలో నిర్వహిస్తోందని సంబంధిత పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్బీఐ 90వ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన ఆన్‌లైన్ క్విజ్ పోటీల పోస్టర్ ను విద్యార్థులకు ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన మరియు ఆర్థిక క్రమశిక్షణ కొరకు జిల్లా కలెక్టర్ గారు ఎల్డిఎం విశ్వనాథ్ రెడ్డితో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ ఆర్బీఐ వారు ఆన్‌లైన్ క్విజ్‌ని మూడు దశలలో నిర్వహిస్తోందని, వాటిలో జాతీయ స్థాయి జోనల్ స్థాయి మరియు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అందులో జాతీయ స్థాయి ప్రథమ బహుమతి 10 లక్షలు, ద్వితీయ బహుమతి 8 లక్షలు, తృతీయ బహుమతి 6 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భారతదేశం 5 జోన్‌లుగా విభజించబడిందని, అందులో జోనల్ స్థాయి1వ బహుమతి 5 లక్షలు, 2వ బహుమతి 4 లక్షలు, 3వ బహుమతి 3 లక్షలుగా ఉన్నాయని తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి 1వ బహుమతి 2 లక్షలు, 2వ బహుమతి 1.5 లక్షలు,

2

గోవులను రక్షించుకుందాం...

సంస్కృతిని కాపాడుకుందాం

- టిటిడి ఈవో జె.శ్యామలరావు

విశాలాంధ్ర - తిరుపతి : వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపాలైన గోవులను రక్షించుకుని, సనాతన హైందవ ధర్మాన్ని కాపాడుకోవాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు పిలుపునిచ్చారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర గోసంరక్షణశాలలో మంగళవారం గోకులాష్టమి గోపూజ మహోత్సవం ఘనంగా జరిగింది.

2

ఏపీలో రూ.1,040 కోట్ల పన్ను ఎగవేత

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 602 వ్యాపార సంస్థల్లో ఆడిట్ తనిఖీలు చేస్తే అందులో రూ.2,676 కోట్ల పన్ను ఎగవేతను గుర్తించామన్నారు.ఈ ఏడాది 532 యూనిట్లను తనిఖీలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, జులై వరకు 370 యూనిట్లను తనిఖీ చేశామన్నారు. ఇందులో 1,040 కోట్ల పన్ను ఎగవేతను గుర్తించామన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు వైజాగ్,గుంటూరు, రాజమండ్రి, నెల్లూరు, తిరుపతి సీజీఎస్టీ ఆడిట్ సర్కిల్ మాత్రమే ఉన్నాయని,త్వరలో అనంతపురం ,కర్నూల్ సర్కిల్స్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.జీఎస్టీ సక్రమంగా వసూలు చేయడం వల్ల దేశాభివృద్ధికి, 'వికాసిత్ భారత్%-%2047' కలను సాకారం చేసేందుకు ఎలా దారి తీస్తుందో ఆయన వివరించారు.దేశంలో పెద్ద పరిశ్రమలు సకాలంలో పన్నులు చెల్లిస్తే వారిని ఆదర్శంగా తీసుకుని చిన్న పరిశ్రమలు,వ్యాపారాలు చేసుకునే వారి కూడా త్వరగా పన్ను చెల్లింపు చేస్తారని తద్వారా దేశం ఆర్థిక పురోభివృద్ధికి సహకరించిన వారు అవుతామని తెలిపారు.దేశంలో పన్ను చెల్లింపు చేసే వారి సంఖ్య 70 లక్షల నుంచి 1.40 కోట్లకు పెరగడం అభినందనీయమన్నారు. మధ్యస్త పన్ను స్లాట్ 14.5 శాతం నుంచి 11.5 శాతానికి తగ్గించడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి బాటలు పడ్డాయన్నారు.గతంతో పోలిస్తే ప్రస్తుతం ఆన్‌లైన్ జీఎస్టీ నమోదు, క్రమబద్ధమైన రిటర్న్ ఫైలింగ్, ఆడిట్ ప్రక్రియలో మార్పు వచ్చిందన్నారు.కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ అంబి, అసిస్టెంట్ కమిషనర్ మాలతీ, సూపరింటెండెంట్ విక్రం, సిబ్బంది పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో గోవుకు ప్రముఖ స్థానం ఉందన్నారు. గోవును హిందువులు గోమాతగా పూజిస్తారని, తద్వారా పాడిపంటలు వృద్ధి చెంది దేశం సస్యశ్యామలం అవుతుందన్నారు. గో శాలలో పశువుల షెడ్ల వద్ద ఉంచిన బెల్లం, బియ్యం, పశుగ్రాసాన్ని భక్తులు స్వయంగా పశువులకు తినిపించే అవకాశాన్ని టిటిడి కల్పించిందని వివరించారు.అనంతరం తిరుపతి ఎంఎల్‌ఏ శ్రీ శ్రీనివాసులు మాట్లాడుతూ, గోవు గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు టిటిడి గోపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. గోశాలలో గోకులాష్టమి గోపూజకు చాల ప్రాదాన్యత ఉందన్నారు. గోవును పూజించడం వలన పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగా వుంటుందని తెలిపారు. అంతకుముందు ఈవో దంపతులు గో పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ వేణుగోపాల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు శ్రీ వేణుగోపాల స్వామివారికి అభిషేకం, వేణుగానం, ఎస్వీ వేదపాఠశాల విద్యార్థులతో వేదపఠనం, భజనలు, కోలాటం, అన్నమాచార్య సంకీర్తనాలాపన నిర్వహిం చారు. తరువాత ఎస్‌పిడబ్ల్యు విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాయంత్రం హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో హరికథ వినిపిస్తారు.ఈ కార్యక్రమంలో జేఈఓ శ్రీమతి గౌతమి, సివిఎస్వో శ్రీ శ్రీధర్, గోశాల సంచాలకులు డాఎం కె.హరనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) బహుమతి ఒక లక్ష రూపాయలుగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపిక కోసం ఆన్‌లైన్ క్విజ్ నిర్వహణ ఉంటుందని, సెప్టెంబరు1, 1999న లేదా ఆ తర్వాత జన్మించిన (సెప్టెంబర్ 1.2024 నాటికి 25 ఏళ్లలోపు) విద్యార్థులు అర్హులని, జిల్లాలోని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.అ క్విజ్ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ కొరకు www.rbi90quiz .in/students/register వెబ్సైట్‌ను చూడాలని తెలిపారు. సందేహాల నివృత్తికి www.rbi90q uiz.in/faqs వెబ్సైట్ చెక్ చేయాలని, క్విజ్ ప్రాక్టీస్ కొరకు www.rbi90quiz.in/practice-quiz వెబ్సైట్ చూడాలని సూచించారు.

తిరుమలలో వైభవంగా కాళీయమర్ధనుడికి అభిషేకం



విశాలాంధ్ర - తిరుపతి : టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుమల గోగర్భం సమీపంలోని కాళీయమర్ధనుడైన శ్రీకృష్ణునికి అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు తోచంద నాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ, ఉట్లోత్సవం నిర్వ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్డెన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు, గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల మేరకే నిర్దేశించిన గడువులోపు బదిలీలు

- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నిబంధనల మేరకే, నిర్దేశిత గడువులోగా బదిలీలు చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీ లపై ఆంక్షలు సడలించి కొన్ని ముఖ్య శాఖలలో బదిలీలకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో పలు శాఖలలో జీఓ మేరకు బదిలీల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలపై కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్‌తో కలిసి మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీల నిబంధనల మేరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన వారు తప్పనిసరిగా బదిలీ, రిక్వెస్ట్ బదిలీలు తదితర అంశాలు ప్రభుత్వం నుంచి అందిన జీఓలోని నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవకతవకలకు, ఫిర్యాదులకు తావు ఉండరాదని సూచించారు. కంపిటెంట్ అథారిటీ వారు సదరు బదిలీలు చేపట్టాల్సి ఉంటుందని, రేపు ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా, నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లా కలెక్టర్లు కలిసి చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీటిలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, గ్రామ వార్డు సచివాలయం శాఖ, గనులు భూ గర్భ శాఖ, ఇంజినీరింగ్ సిబ్బంది అన్ని శాఖలు, దేవాదాయ శాఖ, రవాణా శాఖ, ఈఎఫ్ఎస్ అండ్ టీ, పరిశ్రమల శాఖ, విద్యుత్ శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్ శాఖల్లో బదిలీలు జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఈఓ ఆది శేషా రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, గ్రామ వార్డు సచివాలయం అధికారిని సుశీల దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, చదువు విషయంలో జాగ్రత్త వహించండి

విశాలాంధ్ర -చిత్తూరు : పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వారి పిల్లలను వసతి గృహాల సంరక్షణలో ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ, వసతి గృహాల జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో వసతి గృహాల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వసతి గృహాల సంరక్షణలో వారి పిల్లలను ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించా లన్నారు. ప్రతి నెలా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పి హెచ్ సి పరిధిలోని బాలికలు వసతి గృహాలను మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తరచుగా పరిశీలించి బాలికలకు అవసరమైన వైద్య సేవలు అందించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆ దిశగా వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరుని అందించేలా తాగునీటి ట్యాంకర్లను పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకొని శుభ్రం చేయించాల న్నారు. వసతి గృహాల వద్ద రాత్రి వేళల్లో భద్రతకు సంబంధించి రెసి డెన్షియల్ హాస్టల్స్ లో ప్రతిరోజు రాత్రి ఇద్దరు టీచర్లు ఉండడం జరుగుతుందని గురుకుల పాఠశాలల అధికారి కలెక్టర్ కు వివరి ంచారు. ఈ సమీక్షలో భాగంగా వసతి గృహాల నిర్వహణలో ప్రొవిజన్స్ అన్ని టెండర్ల మేరకు వసతిగృహాలకు అందడం జరుగుతుం దని, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు తదితర వస్తువులను వసతి గృహాలను బట్టి కొన్ని టెండర్ల ద్వారా కొన్ని వార్డెన్ల లు తీసుకురావడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు. రామకుప్పం మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎత్తులో నిర్మించడం, సరైన రోడ్డు సౌకర్యం లేని కారణంగా ప్రొవిజన్స్, గ్యాస్ ను తీసుకొని వచ్చేందుకు చాలా అసౌకర్యంగా ఉండదని వెండార్స్ తెలుపుతున్నారని ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా.. రోడ్డు సౌకర్యం నిమిత్తం సిసి రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిత్తూరులో 250 మంది ఉండే బాలికల వసతి గృహానికి బోరు కలదని, పైపులైను సౌకర్యం కల్పించి నీటి ఎద్దడిని తీర్చాలని వార్డెన్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఈ అంశానికి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

సమన్వయంతో పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి) బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కాణిపాకం ఆలయ పరిపాలన భవనం లో పూతలపట్టు ఎంఎల్‌ఏ కె.మురళి మోహన్, ఎస్.పి మణికంఠ చందో లు, ఆలయ ఈ ఓ వాణి తో కలసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 07 న వినాయక చవితి నాడు ప్రారంభమై 21 రోజులు నిర్వహించడం జరుగుతుందని, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్,వైద్య ఆరోగ్యశాఖ ,పంచాయతీ రాజ్, ఏ పి ఎస్ ఆర్ టి సి, అగ్నిమాపక శాఖ, తదితర శాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లను సెప్టెంబర్ 02 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన సిబ్బంది ని కేటాయించడం జరుగుతుంద న్నారు. కాణిపాకం వెళ్లే రోడ్డు మార్గాలు, స్వామి వారి రథం తిరిగే మార్గాలకు అవసరమైన మేర రిపేర్ లు చేసి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను, యాత్రికుల సౌకర్యార్థం ప్రాథమిక తాత్కాలిక వైద్యశాల ఏర్పాటు చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను, దేవస్థాన పరిసర ప్రాంతాలను, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలని డి పి ఓ ను ఆదేశించారు. భక్తుల సంఖ్యకు అనుగుణ ంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్ టి సి అధికారులను, ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అగ్నిమాపక శాఖ అధికారులను, కార్యక్రమ ఏర్పాట్లు, బ్రహ్మోత్స వ వివరాలను భక్తులకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పిం చాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్, అదనంగా జెనెరేటర్ లను ఏర్పాటు చేసుకో వాలని విద్యుత్ శాఖ అధికారులను, ఆలయాల పరిసరాలలో సి సి కెమె రాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి శాంతిభద్రతల పర్యవేక్షించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పూతలపట్టు ఎం ఎల్ ఏ మురళీమోహన్ మాట్లాడుతూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి స్వయంభువు అని, స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా తగు ఏర్పాట్లు చేయాలని, దైవ దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడు సంతృప్తిగా భగవంతుడి దర్శనం చేసుకుని వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామ న్నారు. తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తుల తాకిడికి అనుగుణంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన న్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల ను,క్షేత్రం ప్రాముఖ్యత, విశిష్టతకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆలయ అర్చకులు, ప్రభుత్వ సిబ్బంది, ఉభయదారులు సమిష్టిగా, సాంప్రదయబద్ధంగా కార్యక్రమ నిర్వహణకు కంకణబద్ధులు కావాలని తెలిపారు. పదికాలాల పాటు భక్తుల గుండెల్లో నిలిచిపోయేలా బ్రహ్మోత్సవాలను నిర్వహించు కోవాలన్నారు.ఎస్ పి మాట్లాడుతూ కాణిపాకం వచ్చే రోడ్డు మార్గంలో గుంతలు పూడ్చడం, అవసరమే ప్రదేశాలలో, మలుపుల వద్ద తాత్కాలికంగా లైట్ లు ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. యాత్రికుల రద్దీని బట్టి పార్కింగ్ కు సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుందన్నారు. సి సి కెమెరాల ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ జరుగుతుందన్నారు. కమాండ్ కంట్రోల్ రూం లో టివి లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది తో సివిల్ డ్రెస్ లో నిరంతరంపర్యవేక్షిస్తామన్నారు. దాదాపుగా 450 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ సమీక్షా సమావేశంలో డీఎస్పీ సాయినాథ్, ఎక్సైజ్ శాఖ అధికారి ఆయిషా బేగం, ఏఈఓ లు రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి,ధనుంజయ్, హరి మాధవరెడ్డి,కృష్ణారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉభయ దారుల సంఘం అధ్యక్షులు ఈశ్వర్ బాబు మాజీ చైర్మన్ మణి నాయుడు సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

బహిరంగ ప్రకటన - ఆంధ్రప్రదేశ్ రీజియన్ లో బ్రాంచీల మూసివేత

మేము 27-11-2024 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మూసివేస్తున్నామని తెలియజేయుచున్నాము

బ్రాంచ్	బ్రాంచీల చిరునామాలు
హిందూపూర్	1వ అంతస్థు, యూనిట్ నెం.9/1/39, బిటి కాంపౌండ్, మోర్ సూపర్ మార్కెట్ ప్రక్కన, హిందూపూర్, అనంతపూర్ జిల్లా, ఎ.పి.-515201.
రాయచోటి	1వ అంతస్థు, మదనపల్లి రోడ్ దగ్గర బిల్డింగ్, కడప జిల్లా, రాయచోటి, ఆంధ్రప్రదేశ్ 516269.
ధర్మవరం	1వ అంతస్థు, డి.నెం 2-54, శారదా నగర్ వద్ద భవనము, ధర్మవరం, ఆంధ్రప్రదేశ్ - 515671.

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయుటమైనది ఖాతాదారులు అందరు దయచేసి గమనించగలరు.

సం/- అధీకృత అధికారి

M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు అందిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర నెల్లూరు నియోజక వర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు అవకాశాలు కల్పించడమే తన ధ్యాయమని ఎమ్మెల్యేగా థామస్ అన్నారు. బంగారం ఫార్వేట్ నగరం వెలుగు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ లత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి సర్పంచులు, ఎంపిటీసీలు, సమస్యలు పెండింగ్ బిల్స్ ఉంటే వినతి రూపంలో అందించాలని తెలిపారు. జూలై 15న జరిగిన ప్రజా వేదికలో 800 అర్జీలలో 75 శాతం భూకబ్జాలపై అర్జీ వచ్చాయని సభలో వివరించారు.వైసీపీ హయంలో భూకబ్జాలు జరిగాయి వాటిని త్వరగా విచారించి రైతులకు అందజేయాలని ఎమ్మార్వోను ఆదేశించారు. కృష్ణాపురం రిజర్వాయర్లో గతంలో జైకా నిధులుతో 30 కోట్లతో మంజూరు చేస్తే అందులో సగం పనులు మాత్రమే కాంట్రాక్ట్ చేశారని మిగిలిన పనులు పూర్తి అయ్యేలా చేయాలని ఏఈ నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా దాని పూర్తి వివరాలతో నాకు రాసి ఇవ్వాలని నేను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేస్తానన్నారు. మండలానికి నాలుగు కోట్ల 70 లక్షల రూపాయలు వివిధ పనుల కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. అందరూ కలిసి మండల అభివృద్ధికి పని చేయాలని ఎమ్మెల్యే కోరారు. విద్యుత్ ఏఈ రియాజ్ పైన సర్పంచులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా ఇకమీద అందుబాటులో ఉండి రైతులకు మేలు చేయాలని ఆదేశించారు. బిల్లుదానకు రోడ్డు సౌకర్యం చేపట్టాలని సర్పంచ్ ధనంజయ వర్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అల్లగుంటలో వెంటనే స్మశానంకు దారి ఏర్పాటు చేసి రాళ్లు నాటాలని తహసీల్దారును ఆదేశించారు.ఎంపీపీ లతా మాట్లాడుతూ మండల శాఖ అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. లక్ష్మీపతి మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి ప హామీలు వందరోజుల పనిని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భగవతి, ఏడి నాగరాజు, ఎంఈఓ విజయ్ కుమార్ ఏవో హేమలత డాక్టర్ గోపినాథ్ భువనేశ్వరి సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

బాబు, నాని గెలుపుతో మొక్కులు

అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించిన ఎంఎల్ఏ పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, కల్ రోడ్ పల్లి పంచాయతీ, బొడింబాయి గ్రామస్థులు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవాలని గ్రామ దేవత దేశమ్మకు మాజీ సర్పంచ్ కెసి నాయుడు వారి కుటుంబ సభ్యులు మొక్కుకున్నారు. గత సంవత్సరం అక్రమంగా అరెస్టు చేయడంతో దిగ్భ్రాంతికిలోనై గ్రామ దేవత దేశమ్మకు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా ప్రజలు సుఖశాంతులతో జీవించాలన్నా ఇద్దరు గెలవాలని గ్రామ దేవతకు మొక్కుకున్నారు. అఖండ మెజారిటీతో గెలవడంతో మంగళవారం గ్రామదేవత దేశమ్మకు మొక్కులు తీర్చుకోవడం జరిగింది. మాజీ సర్పంచ్ కెసి నాయుడు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మండల నాయకులతో కలిసి హాజరయ్యారు. గ్రామ ప్రజలతో కలసి దేశమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులకు, కార్యకర్తల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు , ఇతరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో బిజెపి సభ్యత్వం నమోదు చేపట్టాలి

- గాలి పుష్పలత

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి గాలి పుష్పలత పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు మంగళవారం చంద్రగిరి మండల బిజెపి అధ్యక్షులు దొరస్వామి ఆధ్వర్యంలో కార్యాశాల సమావేశం జరిగినది. ఈ సమావే శానికి గాలి పుష్పలత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందని ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వివిధ వర్గాలకు చెందిన వారందరూ కూడా సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు టి. సుబ్రహ్మణ్యం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకట ముని, సునీల్ కుమార్, తిలక్, మండలాధ్యక్షులు ఎస్. దొరస్వామి, నరేష్ కుమార్ నాయుడు, వెంకట్ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, ముని రాజ, కె.సి వెంకటరెడ్డి, దొరసామి నాయుడు, ఇందు శేఖర్ పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం: యర్రావారిపాళ్యం హైస్కూల్ విద్యార్థులతో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళ ఆధ్వర్యంలో 'మీకు తెలుసా' హెచ్ఐవి అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. కోరు ప్రతినిధి తులసి మాట్లాడుతూ పిల్లలందరూ ఎటువంటి ఆకర్షణలకు గురికాకుండా, టాటూలు వేపించుకోకుండా జాగ్రత్తగా ఉండాలని అందరూ హెచ్ఐవి అంటే ఏమిటి అది ఎలా సోకుతుంది, హెచ్ఐవి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ సుమలత, మెడికల్ ఆఫీసర్సు, కోరు ప్రతినిధులు విజయలక్ష్మి, హసీనా, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోని గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో వృద్ధాశ్రమాలు పెరగడం బాధాకరం

- శ్రీ కంటి రామ్మోహన్ రావు

విశాలాంధ్ర - గూడూరు : వృద్ధాశ్రమాలు మనదేశంలో పెరిగిపోవడం బాధాకరమని తల్లిదండ్రులను పిల్లలు బాధ్యతగా చూసుకోవాలని గూడూరు పట్టణానికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ కంటి రామ్మోహన్ రావు పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమానికి రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ కంటి రామ్మోహన్ రావు దాతృత్వంతో ఇన్వర్టర్ ను క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి మనదేశంలో వృద్ధాశ్రమాలు పెరగడం చాలా బాధాకరమని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎంతో ప్రేమగా పెంచి పెద్ద చేస్తారని అటువంటి తల్లిదండ్రులపై పిల్లలు బాధ్యతగా ఉండాలని సూచించారు .వృద్ధాశ్రమానికి రాబోయే రోజుల్లో కూడా మా వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ మెంబర్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి ,అధ్యక్షులు నాగులు ,సెక్రటరీ గిరిబాబు ,ధనుంజయ రెడ్డి ,సనత్ కుమార్ ,బొమ్మిడి శ్రీనివాసులు ,బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

గ్రామాల అభివృద్దే...దేశాభివృద్ధి

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు . గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం తో పాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుంది అన్న లక్ష్యంతో మా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు . నియోజకవర్గ పరిధిలో గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించి అధికారుల సాయంతో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు .అదేవిధంగా మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, జడ్పిటిసి సభ్యురాలు యామిని , ఎం.పి.డి.వో వెంకటేశ్వర్ రావు ,ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

సత్యవేడులో కానరాని 108

విశాలాంధ్ర- సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ కు సరిహద్దు ప్రాంతమైన సత్యవేడుకు 108 వాహనం అందుబాటులోకి రావడం లేదు.గతంలో నడుస్తున్న వాహనాన్ని 2024 మార్చిలో ఆపేశారు.దీంతో 108 వాహనం అందుబాటులో లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో రోగులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుంది. పైగా ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు జరిగిన,ప్రమాదంలో చిక్కుకొని క్షతగాత్రులు అయినవారిని సమీప ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించడానికి వీలు లేకుండా పోవడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.దీంతోపాటు రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వారికి సకాలంలో వైద్య చికిత్స అందాలంటే తప్పనిసరిగా 108 వాహనం అందుబాటులో ఉండాల్సి ఉంది.అయితే ప్రస్తుతం వాహనం అందుబాటులో లేకపోవడంతో రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న కొందరు ప్రాణాలు గాల్లో కలిసిపోయే అవకాశాలు లేకపోలేదు. ప్రధానంగా నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలకు ప్రమాదాల బారిన పడినవారు,పాము కాటుకు గురైన వారు, క్రిమిసంహారక మందులు తాగిన వారిని వైద్యం కోసం సంఘటనా స్థలం నుంచి తరలించడానికి 108 వాహనం అందుబాటులో ఉండాలన్న అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.దీంతోపాటు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిన కోలుకోలేని స్థితి ఉన్న రోగులను మెరుగైన వైద్యం కోసం ఇటు చెన్నై, అటు తిరుపతి పెద్ద ఆసుపత్రులకు తీసుకెళ్లాలన్న 108 వాహనం అందుబాటులో ఉండాలి.కానీ గతంలో నడుస్తున్న వాహనాన్ని ఆపేయడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం 108 వాహన నిర్వహణ బాధ్యతలను గత ప్రభుత్వం అరవిందో ఏజెన్సీకి అప్పగించింది. అయితే వాహనాల నిర్వహణపై సంబంధిత ఏజెన్సీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. వాహనం ఆగి ఐదు నెలల పూర్వవుతున్న ఇంతవరకు వాహనం ఏర్పాటు చేయకపోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తోంది.పైగా డిఎంహెచ్ఓ పరిధిలో 108 వాహనాలు నడుస్తున్నాయి.అయితే వాహనాలు ఎక్కడ నడుస్తున్న ఎక్కడ ఆగింది,ప్రత్యామ్నయం తదితర విషయాలపై సంబంధిత డీఎంహెచ్ఓ దృష్టి సారించకపోవడం పట్ల విమర్శలున్నాయి.కేవలం కుర్చీలకే పరిమితం కావడం పట్ల ప్రయోజనం ఏమిటి అన్న ప్రశ్న తలెత్తుతుంది.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు దీనిపై స్పందించి సత్యవేడుకు 108 వాహనం అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

జాతీయ లోక్అదాలత్ విజయవంతం చేయండి

– శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : రాబోవు సెప్టెంబర్ 14వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని, ఈ అవకాశాన్ని కక్షి దారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ, ఏపీ హైకోర్టు వారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 14 వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ జరుగనుంది. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో రాబోయే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు/ కేసులు సామరస్యంగా పరిష్కరించుకొని/ రాజీచేసుకునే వేదిక. ఈ చట్టం ప్రకారం లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు (నిర్ణయం) సివిల్ కోర్ట్ యొక్క డిక్రీ గా పరిగణించబడుతుందని, ఇది అంతిమమైనది, అన్ని పక్షాలకు కట్టుబడి ఉంటుందని చెప్పారు. అటువంటి అవార్డుల పై ఎలాంటి అప్పిలు ఏ న్యాయస్థానము ముందు ఉండదని, కావున ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 14 వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయాలని, అలాగే కక్షిదారులు, అన్ని శాఖల అధికారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి నాయకులతో నేదురుమల్లి భేటీ

విశాలాంధ్ర – వెంకటగిరి : వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో మంగళవారం తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలా లకు చెందిన నాయకులతో భేటీ అయ్యారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురా వడానికి అనుసరించాల్సిన వ్యూహం , ప్రతిపక్ష టిడిపి నుంచి స్థానికంగా వైసిపి నాయకులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సందర్భంగా చర్చించారు. నేదురుమల్లితో భేటీ అయిన వారిలో దక్కిలి మండల వైఎస్ఆర్సిపి జెసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి, సదారెడ్డి , కందాటి రాజారెడ్డి, వెంకటగిరి రూరల్ మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, ప్రభాకర్ బాబు , రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళశాలలో ఉద్యోగమేళా

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అపోలో ఫార్మసీ, ట్రైనీ కెమిస్ట్ శ్రీకాళహస్తి, సూళ్లూరు పేట లో పని చేయడానికి పురుష అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఇక యంగ్ ఇండియా తిరుపతి బ్రాంచ్ లో పని చేయడానికి 28ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న స్త్రీ, పురుషులకు ఇంటర్వ్యూ ఉంటుదన్నారు. ఇక రేణిగుంట టీసీఎల్ పరిశ్రమలో పని చేయడానికి 21–32 మధ్య వయసు గల వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు శ్రీలత తెలిపారు. మరిన్ని వివరాలకు 94405 02338 లేదా 9985020936 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ను సత్కరించిన జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి



విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ను జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేశారు. మంగళవారం శ్రీకాళహస్తి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ను ఫారెస్ట్ కార్యాలయంలో కొట్టే సాయి కలిసి, శాలువతో సత్కరించి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటమును అందజేశారు. అలాగే శ్రీకాళహస్తికి మంజూరు అయిన కైలాసాగిరి నగరవనం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, చిరంజీవి, ఢిల్లీ బాబు, జానీ బాషా పాల్గొన్నారు.

అమృత భారతి ఫౌండేషన్చే పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర – గంగాధర నెల్లూరు : మండల పరిధిలోని తూగుండ్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమృత భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ పుస్తక పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎల్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, విలువలు కాపాడుకోవడానికి విద్యార్థి దశనుండే కృషి చేయాలని పిలుపునిచ్చారు. శతావధాని ఆముదాల మురళీ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యం, తెలుగు పద్యాలు తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు పద్యాలను కంఠస్థం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రాజేంద్ర నాయుడు, విద్యాకమిటి చైర్మన్ కాణిపాకం సుధాకర్, పూర్వ విద్యార్థి ఆముధాల పద్మనాభం, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ లోకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్ లు, జామెంటరీ బాక్స్ లు, స్వామి వివేకానంద జీవిత చరిత్ర, శత మధురిమలు అనే పుస్తకాలు పంపిణీ చేశారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం

అభినందనీయం

విశాలాంధ్ర – కార్వేటినగరం: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఆర్కేఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ.స్వరూప అన్నారు. మంగళవారం వీ. కోటకు చెందిన అమ్మాక్ట్ సహాకార సేవా సంస్థ సీఈవో ధశరథరెడ్డి రూ. 2.50 లక్షలు విలువ జేసే 10 కంప్యూటర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు కంప్యూటర్లు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యాభి వృద్ధి పట్ల అభిమానం కలిగిన దాతలు ఉండటం పేద విద్యార్థులకు ఒక వరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతికి కారణమైన వైద్యశాల సీజ్

విశాలాంధ్ర – పలమనేరు : ఈనెల 26వ తేదీ సోమవారం పలమనేర్ పట్టణంలో టికే వీధిలో ఉన్న శ్రీనివాస క్లినిక్ వైద్యులు అందించిన చికిత్స వికటించి విద్యార్థిని మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయంపై స్పందించిన జిల్లా వైద్యాధికారులు క్లినిక్ ను సీజ్ చేయాలని స్థానిక వైద్యాధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మంగళవారం డాక్టర్ ఆశా ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది క్లినిక్ కు నోటీ సులు ఇచ్చి సీజ్ చేసామని సబ్ యూనిట్ అధికారి జయశంకర్ తెలిపారు. వారు తెలిపిన వివరాలు మేరకు ఎక్కడైనా ఆర్.ఎం.పి , పిఎం పి లు, వారి పేరుకు ముందు డాక్టర్ అనే పదాన్ని వాడకూడదని, వారు సూదులు, సెలైన్లు పెట్టకూడదని తెలిపారు. పీఎంపీలు, ఆర్ఎంపీలు ప్రధమ చికిత్స మాత్రమే అందించాలని అటుపిమ్మట పేషెంట్లను యు పి ఎస్ సి కి గాని , ఏరియా ఆసుపత్రికి గాని పంపిం చాలన్నారు. అలా పంపించలేని పక్షంలో అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అనంతరం మృతురాలు స్వాగ్రామమైన నల్లగు ట్లపల్లిలో వారి ఇంటి వద్దకు వెళ్లి మృతి చెందడానికి గల కారణాలను ఆమె తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అటుపిమ్మట గ్రామంలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించి జ్వరాల బారిన పడిన రోగులను గుర్తించి వారికి వైద్య సేవలు అందించడం జరిగింది అన్నారు. మీదట ప్రజలకు ఎటువంటి జబ్బులు ప్రబలిన వెంటనే యూపీఎస్సీకి గాని , ఏరియా ఆసుపత్రికి గానీ వెళ్లి వైద్యం చేయించుకో వాలని కోరారు. ఆర్ఎంపి ,పి.ఎం.పి ల వద్దకు వెళ్లి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు. ప్రజల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చు పెడుతున్నదని ప్రభుత్వ అందించే వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ,ఉషా కుమారి, ఏఎన్ఎం,లు సుజాత, పార్వతి,ఆశావర్కర్లునాగమణి ,సుమిత్ర, ప్యారి మా, షాహిన తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసం,ఉత్సాహం పెంచి ఆరోగ్యం పెంచే క్రీడలు



విశాలాంధ్ర – కార్వేటినగరం : గురువారం జాతీయ క్రీడదినోత్సవం పురస్కరిం చుకుని మంగళవారం డీ.ఎం పురం పాఠశాలలో క్రీడలు నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి హెచ్.ఎం సరస్వతి క్రీడలను ప్రారంభించారు. మానసిక ఉత్సాహం తో పాటు ఆరోగ్యాన్ని పెంచేవి క్రీడలని వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు తెలిపారు. జూనియర్,సీనియర్ బాలురు, బాలికల విభాగాల్లో కబడ్డీ, వాలీ బాల్,మ్యూజికల్ చైర్స్,త్రో బాల్,హాండ్ బాల్ , ఖో ఖో లను నిర్వహించి ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు విద్యార్థులకు మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేయనున్నట్లు హెచ్.ఎం తెలిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి,హరిత, మాలతి, సుమతీ,సుబ్రమణ్యం రెడ్డి,చిన్నయ్య చెట్టి,వెంకటరమణ య్య,డేల్లిబాబు, రాములు, రంజిత్ కుమార్,తిరుమల రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండె పోటుతో విశ్రాంత ఎస్సై మృతి

విశాలాంధ్ర – పాకాల : పాకాల మండలం ధామలచెరువుకు చెందిన విశ్రాంత ఎస్సై రామయ్య గుండెపోటుతో మృతి చెందారు. దామల చెరువులో నివాసం ఉంటున్న ఆయనకు సోమవారం రాత్రి గుండెపోటు రావడంతో ఇంటివద్దనే కుప్ప కూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు దామలచెరువులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు రామయ్య మృతదేహాన్ని ఆయన స్వగ్రామం అయిన పాకాల మండలం లింగనపల్లిలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. సామాన్య పేద కుటుంబంలో జన్మించిన రామయ్య విద్యాభ్యాసం నుంచే చాలా చురుగ్గా ఉంటూ పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగ సంపాదించారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా కేంద్రం పాలకుర్తి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. ఆ సందర్భంలో నక్సలైట్లు ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పాలకుర్తి మండలంలో నక్సలైట్లు ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ సందర్భంలో నాగన్న దళంలోని దళ కమాండర్ గా ఉన్న నాగన్న ను ఎన్ కౌంటర్ చేసిన రామయ్యకు హెడ్ కానిస్టేబుల్ నుంచి యాగ్జనరీ కోటాలో ఎస్ఐగా పదోన్నతి పొందారు. అదిలాబాద్ జిల్లా బాసర పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వహించి అక్కడే పదవీ విరమణ చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

కోలాహలంగా ఉట్లోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల కేంద్రంలో వెలసి ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అశేష భక్త జనం మధ్య అత్యంత వైభవంగా సాగిన ఉట్లోత్సం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని వేకువ జామున సుప్రభాత సేవతో మెల్కొలిపి శుద్ధి, తోమాల, కొలువు, అర్చన, నిత్యకైంకర్యాలు నిర్వహించారు. తదుపరి పంచాంగశ్రవణం చేపట్టి భక్తులకు సర్వ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం ఉభయ దేవేరులతో పాటు స్వామివారిని పట్టువస్త్రాలు, సుగంధ భరిత పుష్పాలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా ఆలంకరించారు. అలాగే యాదవ కులస్తులచే ఉట్లోత్సవాన్ని నిర్వహించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామస్తులు, కార్వేటినగరం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. -గ్రామ వీధుల్లో వేణుగోపాలుడు విహారం ఉట్లోత్సవం సందర్భంగా రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలుడు మంగళవారం గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగారు. ఈ సందర్భంగా స్వామివారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, శుద్ధి, తోమాల, అర్చన, పంచాంగ శ్రవణం, నిత్య కైంకర్యాలు చేపట్టారు. అనంతరం ఉభయ నాంచారులతో పాటు శ్రీవేణుగోపాలుడుని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలకలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి ఊరేగించారు. ఈ క్రమంలో భాగంగా భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొ క్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఈవొ నాగరత్న. ఏఈవొ పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్కుమార్, సురేష్కుమార్, టీటీడీ సిబ్బంది, భక్తులు పలువురు పాల్గొన్నారు. -రేపటి నుంచి పవిత్రోత్సవాలు మండల కేంద్రంలోని ప్రసిద్ధ చెందిన రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగో పాలస్వామి ఆలయంలో గురు, శుక్ర వారాల్లో రెండు రోజుల పాటు పవిత్రోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్నట్లు ఆలయ అధికారి సురేష్కుమార్ తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ. గురువారం మృత్యం గ్రహణం, సేనాధిపతి తిరువీధి ఉత్సవం, అంకురార్పణ, యాగశాల, ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరుగతుందన్నారు. అలాగే సోమవారం ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, పవిత్ర సమర్పణ. తిరువీధి ఉత్సవం, యాగశాల, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని భక్తులు అధికసంఖ్యలోపాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

వన్నెకుల క్షత్రియులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వన్నెకుల క్షత్రియులకు ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి నిలబెట్టుకోవాలని శ్రీకాళహస్తి వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. శ్రీకాళహస్తి వన్నెకుల క్షత్రియ సంక్షేమ భవన్ నందు ముఖ్య వన్నె కుల క్షత్రియ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం రావడం జరిగిందని, స్థానికంగా శాసనసభ్యులుగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలిచారని, ఆ ఎన్నికల్లో పెద్ద ఎత్తున వెన్నెరెడ్డి సోదరులు తెలుగుదేశం పార్టీని ఆదరించడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు అభ్యర్థిగా ఉన్న సుధీర్ రెడ్డి ఊరందూరులో గత ఫిబ్రవరి 2న బ్రేక్ ఫాస్ట్ విత్ వన్నెరెడ్డి నాయకులతో ఒక సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, ఆ సమావేశంలో వారు వన్నెకుల క్షత్రియ సోదరుల కొరకు ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాల్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. వన్నెకుల క్షత్రియ సోదరుల కోసం రాజకీయంగా కూడా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవుల్లో జనాభా దామాషా ప్రకారం మీలో ముఖ్యమైన నాయకులు కొందరితో మాట్లాడుకుని మీ ద్వారానే వారి పేర్లను తీసుకుని అధిష్టానికి పంపి రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా కమ్యూనిటీ నిర్మాణాన్ని స్థలాన్ని ప్రభుత్వం తరఫున కేటాయిస్తామని, వన్నెకులమునకు ప్రభుత్వం ద్వారా రావలసినటువంటి అన్ని కార్యక్రమాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రాజకీయంగా కూడా ఉన్నత పదవుల్ని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఇప్పిస్తామని ప్రస్తుతం ఎన్నికైన శాసనసభ్యులు సుధీర్ రెడ్డి హమి ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ సుధీర్ రెడ్డి అమలు చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న స్థలానికి ఫ్లడ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, అదే విధంగా కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాజకీయంగా కూడా ఎక్కువ అవకాశాలు వన్నెకుల క్షత్రియ నాయకులకు కల్పించాలని, ఆ విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి అందరికి అవకాశాలు కల్పించాలని వన్నెకుల క్షత్రియ సంఘ నాయకులు మస్తాన్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో తీర్మానించారు. ఈసమావేశంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డితోపాటు, వన్ని కుల క్షత్రియ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు మిన్నల్ రవి, సీనియర్ పార్టీ నాయకులు పేట బాలాజీ రెడ్డి, రాష్ట్ర యువత నాయకులు ప్రతాపరెడ్డి, పార్లమెంట్ బిసి కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ రెడ్డి, నియోజకవర్గ బీసీ అధ్యక్షులు దొరై రాజు రెడ్డి, ఏర్పేడుమండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య, నాయకులు భయ్యా రెడ్డి, తేజారెడ్డి, మురళి రెడ్డి, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని, నేత్రదానం చేసి అంధులకు చూపు ఇవ్వాలని కోరారు. మరణానంతరం కళ్లు మట్టిలో కలిసిపోకుండా మరో మనిషికి చూపునిస్తాయని చెప్పారు. నేత్రదానాన్ని పవిత్రమైన బాధ్యతగా పాటిద్దామని పిలుపునిచ్చారు. మరణించిన వ్యక్తి సమాచారాన్ని ఆరు గంటల లోపల సమీపంలోని కంటి సేకరణ కేంద్రానికి ఇస్తే వైద్య సిబ్బంది వచ్చి నేత్రాలను సేకరిస్తారని తెలిపారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ అధికారిని మధుబాబు మాట్లాడుతూ జాతీయ నేత్రదానం పక్షోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని, ప్రజల మూఢనమ్మకాలు వదిలి నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీపీఎంఓ శ్రీనివాసులు, జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్, ఎస్‌వీఆర్‌ఆర్‌జీజీహెచ్ ఆప్తాల్మజీ, హెచ్‌ఓడీ చలపతి రెడ్డి పాల్గొన్నారు.

డీయస్పీ నరసింహమూర్తికి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి డీయస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరసింహమూర్తిని మంగళవారం తెలుగుదేశం నాయకులు సన్మానించారు. నరసింహమూర్తిని ఆయన కార్యాల యంలో కలసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రీకాళహస్తి డివిజనులో నిష్పక్షపాతంగా శాంతిభద్ర తలు కాపాడాలని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు కోరా రు. ఈ కార్యక్రమంలో కాపుగున్నేరి సి0గిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, శ్రీకాళహస్తి జడ్పీటీసీ కాపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, తొట్టంబేడు మాజీ జడ్పీటీసీ వెంకటాచలం పాల్గొన్నారు.

అందుబాటులో ఉద్యాన మొక్కలు

వ్యవసాయ శాఖ అధికారి భారతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలో ఉద్యానవన పంటలపై ఆసక్తి కలిగిన రైతులకు వ్యవసాయ శాఖ వారు మొక్కలు పంపిణీకి అందుబాటులో ఉన్నాయనీ వ్యవసాయ శాఖ అధికారి భారతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఉద్యాన క్షేత్రం నందు మామిడి మొక్కలు , కొబ్బరి మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు,మామిడి రకాలు బెనేశ , మల్లికా,బెంగ్లోర, పునాస ,రకాలు 45 రూపాయలకు లభిస్తుందన్నారు, కొబ్బరి మొక్కలు లభిస్తాయి, కావలసిన రైతులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 7995086968 (ఉద్యాన అధికారి) ఎంపీఈఓ నెంబరు9100411321.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో అధికారులు ఉంటారన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు తెలుగు భాషోత్సవాల వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని జరుగుతున్న తెలుగు భాషోత్సవాలు సందర్భంగా మంగళవారం కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు “తెలుగు భాష ప్రాధాన్యత” అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వహించిన సదస్సుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె వాగ్దేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాష తేనె కన్నా తీయ్యనైనదని ఇలాంటి మధురమైన తెలుగు భాషను విశ్వవ్యాపితం చేయాలన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ ప్రసంగిస్తూ భాషా నైపుణ్యాలపై పటుత్వం పెంపొందించుకోవాలని, మాతృభాషలో పటుత్వం సాధించినప్పుడే ఇతర భాషలు నేర్చుకోవడం సౌలభ్యమవుతుందని పేర్కొన్నారు. తెలుగు భాష మీద మమకారం పెంచుకోవాలని నిర్దేశించారు. చివరగా వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు. విజేతలకు ఆగస్టు 29 న తెలుగు భాష దినోత్సవం రోజున ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్టు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు విశ్వనాధం,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సహజ వాయువు వినియోగ భాగస్వామిగా మారిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: భారతదేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ తిరుపతి, శ్రీ సిటీ యొక్క ఇంధన అవసరాలను పునరావిష్కరించటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తిస్తూ సమగ్ర గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ ను అభివృద్ధి చేయటం ప్రారంభించింది అని అన్నారు.స్తానిక తిరుమల బైపాస్ రోడ్డు లో ఉన్న ఓ ప్రైవేట్ హొటల్లో మీడియాతో మాట్లాడుతూ తిరుపతి పారిశ్రామిక,వాణిజ్య మరియు నివాస రంగాలకు ఆధారపడతగిన తక్కువ ఖర్చుతో కూడిన, పర్యావరణ అనుకూల సహజ వాయువు ఆత్మాభ్యలను అందించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క లక్ష్యం. ఇటీవల జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారని తెలిపారు.శ్రీ సిటీ,తిరుపతి ఆంధ్రప్రదేశ్ యొక్క సుస్థిర అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ నిబద్ధతను తెలియపరుస్తుంది అని తెలిపారు.ఈ భాగస్వామ్యం పై ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ అభిలేష్ గుప్తా మాట్లాడుతూ పారిశ్రామిక మరియు వాణిజ్య సంస్థలకు నమ్మకమైన ఇంధన పరిష్కారాన్ని అందించే సహజ వాయువు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి శ్రీ సిటీ,తిరుపతి భాగస్వామ్యం చేసుకోవ టానికి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు.గౌతమ్ ఆనంద్ రీజినల్ హెడ్ - ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ నెల్లూరు, చిత్తూరు,తిరుపతి, వైయస్సార్ జిల్లా, కడప,అన్నమయ్య అనంతపురం తో సహా ఆంధ్రప్రదేశ్‌లోని 7 జిల్లాల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేస్తోంది. అని అన్నారు. మేము ఇప్పటికే 3 లైవ్ ఎల్ సి ఎన్ జి స్టేషన్‌లతో సహా 56 సిఎన్జి స్టేషన్‌లను ప్రారంభించాము అని,పరిశ్రమలు తమ నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అని తెలిపారు.సమాజం యొక్క స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది అని అన్నారు.

ముక్కంటి సేవలో ఆర్ఎస్ఎస్ నేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం ఆర్ఎస్ఎస్ నేత మురళీధర్ జీ దర్శించుకున్నారు. తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో రవి, రాష్ట్ర ఎంఎస్ఎస్ సంఘటన మంత్రి రంగనాయకులు ,అరవింద్ పాల్గొన్నారు.

ప్రతి కల్యాణ మండపంలో వాయిద్య బృందమునకు స్టేజి ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రతి కల్యాణ మండపంలో వాయిద్య బృందమునకు స్టేజి ఏర్పాటు చేయాలని శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సేవా సంఘం అధ్యక్షులు కొత్తపట్నం మహేంద్ర కోరారు. మంగళవారం పానగల్, శ్రీ పొన్నాలమ్మ దేవస్థానం నందు శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సేవా సంఘం అధ్యక్షులు మహేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి, శ్రీకాళహస్తిలోని ప్రముఖ, నాదస్వరం ఇద్వాన్సులు, డోలు విద్వాన్సులు, భజంత్రీ బృందాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి పెద్దపెద్ద కళ్యాణ మండపాలు కట్టారని, కొన్ని కళ్యాణ మండపాలలో వాయిద్య బృందం కూర్చోవడానికి స్టేజీలు ఏర్పాటు చేసి ఉన్నారని, మరికొన్ని మండపాలలో స్టేజి కాదు కదా, కింద కూర్చోవడానికి చిన్న క్లాత్ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధ్యక్షులు మహేంద్ర దృష్టికి తీసుకువచ్చా మన్నారు. అధ్యక్షులు మహేంద్ర మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం మన ఇంట్లో ఏ శుభకారం జరిగినా మొట్టమొదటిగా గుర్తొచ్చేది మంగళ వాయిద్యాలు, అలాంటి, మంగళకరమైన శుభకరమైన, వాయిద్య బృందావనం గౌరవించుకోవడం మన సంప్రదాయమని, ఆ సాంప్రదాయాన్ని మనం గౌరవించుకోవాలన్నారు. నాయి బ్రాహ్మణ, వాయిద్య బృందములను గౌరవించవలసిందిగా శ్రీకాళహస్తిలోని కళ్యాణ మండపాల యాజమాన్యం కు, మేనేజర్లకు ,శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సేవా సంఘం తరపున కోరుతున్నట్టు మహేంద్ర తెలిపారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో
ముదిరాజు సంఘం ముందుంటుంది

విశాలాంధ్ర- సత్యవేడు: సామాజిక సేవా కార్యక్రమాల్లో ముదిరాజ్ సేవా సంఘం ఎల్లవేళలా ముందుంటుందని ఆ సంఘం సత్యవేడు మండల అధ్యక్షులు మురళి(కోళ్ల చిన్న) స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని తొండుగులి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం చెంగయ్య పర్యవేక్షణలో పలువురికి విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షులు మురళి మాట్లాడుతూ పేద పిల్లలు చదువులకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో నోటు పుస్తకాలను వారికి అందిస్తున్నామన్నారు.చదువులపై శ్రద్ధగా ఉంచి పిల్లలు చదువుకుంటే వారి భవిష్యత్తుకు డోకా ఉండదన్నారు.తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని అవగాహన పెంపొందించుకోవాలన్నారు.తదనంతరం ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షులు మురళి సగం సభ్యులతో కలిసి పాఠశాలలో చదువుతున్న 17 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను,పెన్నులను అందించారు.కాగా విద్యా సామాగ్రిని సంఘం అధ్యక్షుడు మురళి సొంత ఖర్చులతో వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవా సంఘంసభ్యులునాగరాజు,లక్ష్మీనారాయణ,కుమార్,రామచంద్రయ్య,గురుతదితరులు పాల్గొన్నారు.

పాడిరైతులకు పాలపాత్రలు అందజేత

విశాలాంధ్ర - వెదురుకుప్పం : మండలంలోని పాడి రైతులకు శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కొండకిందపల్లి బిఎంసియు పరిధిలోని కురివికుప్పం గ్రామం లో మంగళవారం ఉదయం బోనస్ మరియు బోనస్కు సంబంధించిన స్టీలు పాల క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ పి కుమార రాజా, సూపర్వైజర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఏరియా కోఆర్డినేటర్ పి కుమార్ రాజా మాట్లాడుతూ శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ద్వారా రైతులకు సరైన రేటు అందించడం జరుగుతుందన్నారు.ఆదేవిదంగా 2023 2024 సంవత్సరంకు సంబంధించిన బోనస్ అందించడం జరిగిందన్నారు. పాల క్యాన్లతో పాటు మొక్కజొన్నలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. రైతులకు మినరల్ మిక్చర్ క్యాల్షియం కేన్లను అందించుతూ వాటి ఉపయోగాలను రైతులకు వివరించడం జరిగింది.

తుమ్మలగుంటలో...
వైభవంగా శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు

- ఆలయం వద్ద వైభవంగా సాగిన ఉట్లోత్సవం
- ఉట్టికొట్టేందుకు పోటీలు పడ్డ యువకులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీక్రిష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలను ఆలయంలో ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా క్రిష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మంగళవారం ఉదయం ఆలయంలోని ఉత్సవ మూర్తులను రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీక్రిష్ణుని అలంక రణలో ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీక్రిష్ణునికి ఎంతో ప్రీతికరమైన వెన్న ముద్దలు, అటుకుల పాయసం వంటి తీయ్యటి తినుబండారాలను నైవేద్యంగా సమర్పించారు. ఆ తరువాత ఆలయం వద్దకు వచ్చే భక్తులకు వాటిని ప్రసాదాలుగా అందించారు. అనంతరం ఆలయం వద్ద ఉట్లోత్సవం నిర్వహించగా గ్రామంలోని యువతతో పాటు వేద పాఠశాల విద్యార్థులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు. ఉదయం 9గంటల నుంచి 10.30గంటల వరకు సాగిన ఉట్లోత్సవంను గ్రామస్తులతో పాటు ఆలయం వద్దకు వచ్చే భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుబ్రమణ్యంరెడ్డితోపాటు,సిబ్బంది గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తిరుమలలో వైభవంగా కాళీయమర్ధనుడికి అభిషేకం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళ వారం తిరుమల గోగర్భం సమీపంలోని కాళీయమర్ధనుడైన శ్రీకృష్ణ నికి అభిషేకం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు తోచందనాలతో విశేషంగా అభిషే కం చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ, ఉట్లోత్సవం నిర్వ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గార్డెన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు, గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గంలో సెప్టెంబర్-2 వ తేదీ క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర నినాదం తో ఘనంగా నిర్వహిం చబోయే జనసేన పార్టీ అధ్యక్షులు, ఏపి ఉప- ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జనసేన పార్టీ కార్యాలయం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. జనసేన కేంద్ర కార్యాలయం సూచనల మేరకు పలు సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని అందులో భాగంగా మండల నాయకులకు నేరేడు, వేప, రావి మొక్కలు పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఉచితంగా మొక్కలు అందుబాటులో ఉంచదం జరిగిందని,మొక్కలు కావలసిన జనసేన నాయకులు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓసి మోహన్, నాయకులు మనోజ్ కుమార్, మహేష్, కార్తీక్, సాయి, తిరుపాల్ సుమన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెలంపాడు పాఠశాలల్లో శుభదిన భోజనం



విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వెలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం శుభదిన భోజనం ఏర్పాటు చేశారు. వెలంపాడు టీడీపీ నాయకులు వల్లూరు ప్రభాకర్ నాయుడు కుమారుడు భార్గవ్ కృష్ణ జన్మదినం పురస్కరించుకుని ఈ శుభదిన భోజనం విద్యార్థులు, ఉపాధ్యాయులకు పెట్టారు. వీరందరూ భార్గవ్ కృష్ణకు జన్మదిన శుబాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ బూత్ కన్వీనర్ మోటుపల్లి అమర్నాథ్ నాయుడు, వల్లూరు భక్తవత్సల నాయుడు, కిలారి మోహనకృష్ణ, కిలారి వాసు, హరి యాదవ్, హేమంత్ యాదవ్, చెంచయ్య యాదవ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న ఫౌండేషన్‌కు సీఎస్ఆర్ టైమ్స్ గోల్డ్ అవార్డు 2024 ప్రదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అమర రాజా కంపెనీ సౌజన్యంతో నడిచే రాజన్న ఫౌండేషన్ నైపుణ్యాభివృద్ధి విభాగంలో ప్రతిష్టాత్మకమైన సిఎస్ఆర్ టైమ్స్ గోల్డ్ అవార్డు 2024ను అందుకున్నది. ఈ అవార్డ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి, ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ రంగంలో ఫౌండేషన్ అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రముఖ సిఎస్ఆర్ టైమ్స్ సంస్థ ఈ అవార్డుని గోవా రాజ్ భవన్ లో జరిగిన 11వ నేషనల్ సిఎస్ఆర్ సమ్మిట్ కార్యక్రమంలో అందించింది. నైపుణ్యాలు, జ్ఞానంతో వ్యక్తులకు సాధికారత కల్పించడంలో, మెరుగైన జీవనోపాధి అవకాశాలను పొందడంలో రాజన్న ఫౌండేషన్ యొక్క చొరవలకి గానూ ఈ అవార్డును అందించి గౌరవించింది. రాజన్న ఫౌండేషన్ ద్వారా 2014 లో స్థాపించిన అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 2000 నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ విభాగాలలో నైపుణ్యాభివృద్ధి చేయడమే కాకుండా వారికి అమర్ రాజా సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు తద్వారా ఆ నిరుద్యోగ యువత జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి, వారు స్వయం సమృద్ధిగా మారడానికి, సమాజంలో గౌరవమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల రాజన్న ఫౌండేషన్ ఫౌండర్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ "నైపుణ్యాభివృద్ధిలో మా ప్రయత్నాలను ధృవీకరించే ఈ అవార్డును అందుకోవడం మాకు సంతోషంగా ఉందని, మా కార్యక్రమాలు నైపుణ్యం అంతరాన్ని తగ్గించడం, అందరికీ మరింత సమగ్రమైన, స్థిరమైన భవిష్యత్తును సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని తెలిపారు. సిఎస్ఆర్ టైమ్స్ అవార్డ్ 2024 అనేది స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించేందుకు రాజన్న ఫౌండేషన్ యొక్క నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు. గోవా రాష్ట్ర రాజ్ భవన్ లోని దర్బార్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ , రాష్ట్ర పార్లమెంటు సభ్యుడు సదానంద్ చేతులమీదుగా రాజన్న ఫౌండేషన్ హెడ్ సతీష్ రాళ్ళపల్లి అందుకున్నారు.

స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో యంబిబిఎస్ కోర్సులో
2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల యం.బి.బి.ఎస్. కోర్సు నందు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను ఈనెల 26 నుంచి ఆల్ ఇండియా కోటాలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్. వి. కుమార్ తెలియజేస్తున్నారు.నీట్ లో ర్యాంకులను సాధించిన ఆరుగురు విద్యార్థినులు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు ఈ రెండు రోజుల అడ్మిషన్స్ లో భాగంగా యం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశం పొందారని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్. వి. కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ మాట్లాడుతూ... ఆలిండియా కోటా ద్వారా శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు కేటాయించిన 26 సీట్లలో మొత్తం ఆరుగురు విద్యార్థినులు వివిధ కేటగిరుల కింద యం.బి.బి.ఎస్. కోర్సు నందు అడ్మిషన్ పొందడం జరిగిందని ఇందులో న్యూ ఢిల్లీ చెందిన ఒకరు (1), జమ్మూ కాశ్మీర్ చెందిన ఒకరు (1), ఆంధ్రప్రదేశ్ చెందిన ఒకరు (1), కేరళకు చెందిన ఇద్దరు (2), మరియు రాజస్థాన్ కు చెందిన ఒకరు (1) స్విమ్స్ - శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు అడ్మిషన్స్ పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మాపతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషా కళావత్, అసిస్టెంట్ డైరెక్టర్ శశికళ, సూపరింటెండెంట్ ధనలక్ష్మి పాల్గొనడం జరిగింది.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -ఏర్పేడు :మంగళవారం రేణిగుంట మండలం, జీపాళ్యం గ్రామంలో వెలసియున్న రుక్మిణీ సత్యభామా సమేత శ్రీకృష్ణ ఆలయంలో స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని మనం రక్షిస్తే అదిమనం రక్షిస్తుందని ఇప్పుడు ద్వాపరయుగంలోని శ్రీకృష్ణుని చెప్పాడని ఆయన అన్నారు.గాయకులు ముని మోహన్, రామనాథ రెడ్డి, మాజీ హెడ్ మాస్టర్ రాధాక్రిష్ణ, సుబ్రమణ్యం, శంకర్ రెడ్డి , డి.సుబ్రమణ్యంల అమృత గానంతో అలరించారు. చెంగల రాయలు తబలా వాయిద్యం అలరించింది. సాంబశివ పర్యవేక్షణలో కార్యక్రమం ఆనందకరంగా జరిగింది. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. ఈ దైవ కార్యక్రమంలో లోకేష్, కే. చెంగల రాయలు, మణి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు , మహిళలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి: 8 మంది అరెస్టు

విశాలాంధ్ర – వి.కోట: పేకాట స్థావరం పై దాడి చేసిన పోలీసులు 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 6,200 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే బోడిగుట్టపల్లి పంచాయతీ కేంద్రం సమీపంలో ని చింత చెట్టు కింద పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు స్థావరం పై దాడి చేసి సుబ్రమణి, మంజునాథ్, మణి, నంజుండ, నాగప్ప, శ్రీనివాసులు, శ్రీనాథ్ లను అరెస్టు చేసినట్లు సిఐ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏ ఎస్సై జయకృష్ణ, సిబ్బంది మురళి, సతీష్ లు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న జనసేన నాయకులు

హైస్కూల్‌కు గ్యాస్ పొయ్యి వితరణ

విశాలాంధ్ర–వరదయ్యపాలెం: వరదయ్య పాలెం జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో హై స్కూల్ నందు చదువుచున్న విద్యార్థులకు అవసరమైన వంట గ్యాస్ పొయ్యిను ప్రధానోపాధ్యాయురాలు విమలకు అందజేశారు. వరదయ్యపాలెం మండల జనసేన అధ్యక్షులు చిరంజీవి యాదవ్. ఉపాధ్యక్షుడు తులసి రామ్ హైస్కూల్, విద్యా కమిటీ చైర్మన్ పరుశురాం,వైస్ చైర్మన్ సురేష్ ప్రధానోపాధ్యాయురాలు విమల విజ్ఞప్తి మేరకు మంగళవారం ఉదయం పాండూరు హైస్కూల్ కు విద్యార్థుల కు వంట చేయుటకు అవసరమైన గ్యాస్ పొయ్యి అందించేందుకు ముందుకు వచ్చారు .ఈ సందర్భంగా 5000 విలువ గల గ్యాస్ పొయ్యిను అందజేసిన తమ గొప్ప మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా గోకులాష్టమి ఆస్థానం

విశాలాంధ్ర – తిరుమల: శ్రీవారి ఆలయంలో మంగళవారం గోకులాష్టమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీవేంకటేశ్వర స్వామిని సాక్షాత్తు ద్వాపర యుగపురుషుడైన శ్రీకృష్ణునిగా భావించి ఆస్థానం నిర్వహిస్తారు.రాత్రి 8 గంటలకు శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ద్వాదశారాధనం చేపట్టారు. శ్రీకృష్ణ స్వామివారిని బంగారు సర్వభూపాల వాహనంపై వేంచేపు చేసి ప్రబంధగోష్ఠి, పురాణ పఠనం చేపట్టారు. కాగా ఆగస్టు 28న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ స్వామివార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

టిటిడి స్థానిక ఆలయాల్లో శాస్త్రోక్తంగా గోకులాష్టమి

విశాలాంధ్ర -తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వున్న శ్రీకృష్ణ స్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా ఉదయం శ్రీ కృష్ణస్వామివారి మూలవర్లకు అభిషేకం, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటలకు స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. తరువాత గోపూజ, గోకులాష్టమి ఆస్థానం జరిగింది. అదేవిధంగా ఆగష్టు 28న ఉట్లోత్సవంను పురస్కరించుకొని మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్వామి వారికి స్నపన తిరుమంజనం, తరువాత ఊంజల్‌సేవ జరుగునుంది. సాయంత్రం 6.15 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా సాయంత్రం 4.30 గంటలకు శ్రీ కృష్ణ స్వామివారికి అభిషేకం, పురాణ పఠణం, ఆస్థానం నిర్వహించారు. నారాయణవనంలో నారాయణవనం శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం, శుద్ధి నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు శ్రీ కృష్ణ స్వామివారికి అభిషేకం, అనంతరం గోకులాష్టమి ఆస్థానం, నివేదన నిర్వహించారు.

అక్రమాల నిగ్గు తేల్చలేరా..!?

కూటమి ప్రభుత్వానికి బాధ్యత ఉందా లేదా..?

పెద్దిరెడ్డిపై ఇప్పటికే చర్యలు తీసుకోలేదు -మద్యం నిందితులతో లాలూచీ పడుతున్నారా..?
సర్కారు తీరుపై బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ మండిపాటు

విశాలాంధ్ర – పుంగనూరు: మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేస్తే ఇప్పటికీ విచారణ పేరుతో సాగదీస్తున్నారు.. భూములు కబ్జా చేసి, అరాచకాలు చేసిన పెద్దిరెడ్డి పై ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు.. సాక్షాత్తు సీఎం చంద్రబాబు మద్యం నిందితులతో రహస్య భేటీ అయినట్టు అనుమానాలు కలుగుతున్నాయి" అంటూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ మండి పడ్డారు.. సర్కారు తీరుపై అనేక సందేహాలు వ్యక్తం చేస్తూ కీలక ప్రశ్నలు సంధించారు.. సోమవారం విజయవాడలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అరాచకాలు, ఈ ప్రభుత్వ వైఖరి, పెద్దిరెడ్డి విషయంలో నిర్లక్ష్యత అంశాలపై సుధీర్ఘంగా మాట్లాడారు.. పెద్దిరెడ్డిని ఏమీ చేయలేరా..?? పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక అరాచక వాది.. భూ కబ్జాలు చేశాడు, రైతుల నుండి పాలను తక్కువ ధరకు దోచుకున్నాడు.. భూములు లాక్కుని పరిహారం ఎగ్గొట్టాడు.. ప్రజలను బెదిరించి భయపెట్టి, అధికారులను లొంగ దీసుకుని అక్రమాలు చేశాడు.. వీటిపై అసలు విచారణ లేకుండా.. పుంగనూరు నియోజకవర్గంలో చిన్న పిల్లాడిని అడిగినా చెప్తారు.. అటువంటి పాపాల పెద్దిరెడ్డిని ఇప్పటికీ ఏమి చేయలేకపోయారు.. పుంగనూరు వస్తే చంద్రబాబుపై రాళ్ళు వేయించి, తిరిగి అతనిపైనే అక్రమ కేసు పెట్టించి, క్యాడర్ నీ హింసించిన వ్యక్తిపై ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ప్రేమ చూపిస్తుంది.. ఏమైనా అతనితో రహస్య బంధం కొనసాగిస్తున్నారా..? అంటూ నిలదీశారు..! మద్యం నిందితులను రహస్యంగా కలిసారా..!? మద్యంలో రూ. 40 వేల కోట్ల అవినీతి జరిగింది అని చెప్తున్నారు.. కానీ ఆ అవినీతిని కక్కిస్తారా..? లేదా వాళ్ళతో లాలూచీ పడతారా..? మద్యం అవినీతిలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరినీ సీఎం చంద్రబాబు నాయుడు కలిసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.. వాళ్ళ అవినీతిలో మీకు వాటా కావాలా..? కళ్ళెదుట కనిపిస్తున్న అవినీతిని నిర్ధారించి, అరెస్టు చేయలేరా..? అసలు మొన్న సీఎం చంద్రబాబు గారు సీక్రెట్ గా బెంగుళూరు ఎందుకు వెళ్లారు..? రాజమండ్రి నుండి నేరుగా హైదరాబాద్ రావాల్సింది.., ఎప్పటికప్పుడు షెడ్యూల్ మార్పులు చేసి బెంగుళూరు వెళ్లారు.. దీనిలో ఆంతర్యం ఏమిటి..? ప్రజలకు తెలియజేయండి.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. అర్జీవై పేర్కొన్నారు..! ప్రజల అభీష్టం అనుగుణంగా పాలిస్తేనే..! రాష్ట్రంలో ప్రజలు గత అయిదేళ్ల పాలనతో విసిగిపోయారు.. అరాచకాలు, అవినీతి, వివాదాలు, కక్ష సాధింపులు, కేసులతో అంతా రివర్స్ పాలన సాగించారు.. దీంతో ప్రజలు కూటమికి చారిత్రక తీర్పు ఇచ్చారు.. ఈ తీర్పు చంద్రబాబు బ్యాచ్ పై బాధ్యత పెంచింది.. అందుకు అనుగుణంగా పరిపాలన సాగించాలి.. గత అవినీతిని బయటకి తీయాలి, అక్రమార్కులను వదిలి పెట్టకూడదు.. అదే సమయంలో ప్రజలకు జవాబు దారీగా ఉండాలి.. అలా కాదు, మేము దోచుకుంటాం.., వాళ్ళ అవినీతిలో వాటాలు తీసుకుంటాం అని ఈ ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు.., ప్రజలతో పాటూ బీసీ యువజన పార్టీ కూడా నిత్యం ఈ ప్రభుత్వ పనితీరు పరిశీలిస్తూ ఉంటుంది.. పాలన గాడి తప్పినా, అవినీతిలో వాటాలు వెతికినా.. ప్రజల తరపున మా పార్టీ రోడ్డెక్కి వీధి పోరాటాలు చేస్తామని.. ఏ మాత్రం ఉపేక్షించబోమని రామచంద్ర యాదవ్ హెచ్చరించారు..

సంఘాల్ని బలోపేతం చేసుకుని

అభివృద్ధికి పెద్దపీట వేసుకోవాలి:ఎంపిపి

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: పుత్తూరు :సంఘాల్ని బలోపేతం చేసుకొని మన అభివృద్ధికి పెద్దపీటం వేసుకోవాలని మండల అధ్యక్షులు మునివేలమ్మ తెలిపారు. మంగళవారం పుత్తూరు మండలం వైఎంఎస్ మీటింగ్, జనరల్ ఎమ్మెస్ సర్వసభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండలం లోని 26 సంఘాల ఈసీ సభ్యులు 69 మంది హాజరైయ్యారు.ఈ సమావేశాన్ని ఏపీ.ఎం, సి, సి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ పిఎమ్. సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేద నిరుపేదలను గుర్తించాలి ఇంకను సంఘాల్లో చేరకుండా వాళ్ళని గుర్తించి అవగాహన కల్పించి సంఘాల్లో చేర్పించాలి. ప్రతి వి ఓ లీడర్లు లావాదేవులపై నిగా పెట్టాలి .ఎక్కడ తప్పు ఒప్పులకు అవకాశం ఇవ్వకుండా చూసుకోవాలని తెలిపారు అనంతరం ఎంపీపీ ఏ . మునివేలమ్మ మాట్లాడుతూ సంఘాల్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గతంలో జరిగిన తప్పు ఒప్పులు లాగా ఇప్పుడు జరగకూడదు. అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సభ్యురాలు నష్టపోకుండా అభివృద్ధి.బాటలోనడుచుకోవాలన్నారు. ఇంకనూ బ్యాంక్ ల ద్వారా స్త్రీ నిధి, సిబిఎస్ ల ద్వారా తీసుకున్న రుణాలను జీవనోపాదులు అభివృద్ధి కి ఖర్చు చేసి ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి, చెందాలని చెప్పడం జరిగినది. ఈ జనరల్ బాడీ మీటింగ్ లో కొత్తగా ఏం. ఎం.ఎస్.కు అధ్యక్షురాలిగా టి.శకుంతలమ్మ, కార్యదర్శిగా,రాజేశ్వరి,కోశాధికారిగా అమ్ములును ఎన్నుకోవడం జరిగినది. అలాగే వై ఎం ఎస్ కు లీడర్లుగా వై. హేమా, అధ్యక్షురాలు చిట్టెమ్మ, కార్యదర్శిగా, శాంతి కోశాధికారిగా ఎన్నుకున్నారు.

నగరంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర – తిరుపతి : నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని గురువారెడ్డి సమాధుల సమీపంలో గల మస్టర్ గది వద్ద ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. ఆలస్యంగా విధులకు హాజరయ్యే వారిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అనంతరం నగరంలోని వైఎస్ఆర్ మార్గం, లక్ష్మీపురం కూడలి, ఎయిర్ బైపాస్ రోడ్డు, ఎం.ఆర్. పల్లి పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్య పనులను పరిశీలించారు. నగరంలో ఎక్కడా చెత్త వేయకుండా చూడాలని అన్నారు. నగరంలో రోడ్లపైన, కాలువల్లో చెత్త వేసేవారిని గుర్తించి అపరాధ రుసుము విధించాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్త తొలగించాలని యజమానులకు నోటీసులు ఇచ్చినా తొలగించని వారిని మరోమారు హెచ్చరించాలని అన్నారు. అప్పటికి వారు స్పందించకపోతే మీరే తొలగించి అపరాధ రుసుము విధించి, వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులు త్వర్గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి.ఈ. సంజయ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ లు, తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ట్యూషన్ ఫీజు 31లోపు చెల్లించాలి

విశాలాంధ్ర– పుత్తూరు టౌన్ : అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదివే విద్యార్థులు ట్యూషన్ ఫీజ్ చెల్లింపుకు ఈ నెల 31 ఆఖరు తేదీ అని పుత్తూరు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ నరసింహులు తెలిపారు.ఇతర వివరాలకు 9515401088,7382929641 నెంబర్లను చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందిని

ప్రభుత్వం ఆదుకోవాలి

- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్ మాన్ సూపర్వైజర్ ,సెక్యూరిటీ గార్డ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ 2 నెలల జీతాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రం సమర్పించారు .ఈ సందర్భంగా ఏఐటీయుసి జిల్లా గౌరవ అధ్య క్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ,ప్రభుత్వమే బ్రాందీ షాపులను నిర్వహించేది బ్రాందీ షాపులను నిర్వహించడానికి సేల్స్ మాన్ , సూపర్వై జర్, సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవడం జరిగింది. గత 5 సంవత్సరాలుగా వారు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానానికి ఆదాయం రాబడుతు బ్రాందీ షాపుల్లో పనిచేస్తు దీనిపై ఆధారపడి ప్రభుత్వం ఇచ్చే నెలసరి సంపాదనతో వారి కుటుంబాలను పోషించుకుం టున్నారు కొంతమేరకు చదువుకొని ఎలాంటి ఉద్యోగం రాక తమ కుటుంబా లను పోషిం చుకోవడానికి చివరకు బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా బ్రాందీ ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో సుమారు 15 వేల మంది పనిచేస్తున్న సిబ్బందిపై ఆధారప డి జీవిస్తున్న వారు 15000 మంది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం క్రాంతి షాపులో పనిచేస్తున్న సిబ్బంది రైతులు కల్పిస్తా మని అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమ న్నారు ప్రస్తుత అధికారు లు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది బాధలను అర్థం చేసుకొని దృక్పథంతో ఆలోచించి ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్ మాన్ సూపర్వై జర్ సెక్యూ రిటీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ లో ఉన్న 2 నెలల జీతాలు మం జూరు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్ర మంలో చిత్తూరు డివిజన్ పరిధిలోని రూరల్ పరిధిలోని విజయ చక్రవర్తి, అశోక్, ఉమాపతి, రాజా వెంకటేష్ తిరుమల ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగు మన వారసత్వ సంపద

అమ్మభాషకు అంకితమవుదాం - గిడుగు జయంతి సభలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు : సంవత్సరాల చరిత్ర కలిగిన మన తెలుగు భాష వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,దాన్ని పరిరక్షించు కోవాల్సిన అవసరం ఉందని, పాలనా భాషగా, బోధనా భాషగా తెలుగు అమలు జరగాలని తల్లిదండ్రుల నుండి భాష పరిపుష్టం కావాలనికట్టమంచి బాలకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరు నగరంలోని కట్టమంచి బాలకృష్ణారెడ్డి మ్యాంగో భవన్ నందు చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గిరిధరన్ , ప్రధాన కార్యదర్శి సహదేవ నాయుడుల ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరిం చుకుని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కవులు గాయకుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి సాహితీ సంస్థల పలువురు కవులు, రచయితలు పాల్గొన్న ఈ సమావేశంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేస్తూ స్వీయ కవితా పఠనం చేశారు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజు మాట్లాడుతూ మన భాషను మనం నేర్చుకుంటూ, అభివృద్ధి పరుస్తూ పరభాషలను గౌరవిం చాలన్నారు. పలు సాహితీ సంస్థలు వారుతెలుగు భాషకోసం కృషి చేస్తున్నారు.వారి వల్లే కొంత భాషాభివృద్ధి సాగుతున్నదన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయిని శాంతా భాస్కర్ రాసిన బాలల కోసం సైన్స్ వ్యాసాలు, బాల సాహిత్యం నార్ల చిరంజీవి పుస్తకాలను ఆవిష్క రించారు ఈ కార్యక్రమంలో రత్నా బయోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ రత్నా రెడ్డి, ప్రత్యేక అతిధి రచయిత యువశ్రీ మురళి, వయోజన విద్య సంచాలకులు నాగేశ్వర రెడ్డి, సంఘం ఉపాధ్యక్షులు ఎడ్ల బాలకృష్ణా రెడ్డి,యర్రయ్య,తులసీనాదం నాయుడు,వల్లేరు హరినాయుడు, మునస్వామి, మరుపూడి త్యాగరాజు నాయుడు ,ఎంవి శ్రీధర్ రెడ్డి సభలో పాల్గొని మాట్లాడారు ఈ సమావేశంలో కవులు, గాయకులు,రచయితలు సంధ్యా శర్మ,హసీనాబేగం, కలకట రెడ్డెప్ప, శాంతా భాస్కర్, కొఠారివెంకటరత్నం, జీను రాజశేఖర్, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, పేరూరు బాలసుబ్రమణ్యం,వినాయక ప్రకాష్, శాంబోల్ హరినాథ్, వెంకటేష్ ,జము న, సతీష్ కుమార్ తదితరులు వారి స్వీయ కవితలు చదివిరి .తెలుగు భాష పై పాటలు పాడిరి .అనంతరం అతిధులను కవులులను గాయకులను శాలువాతో పుస్తకాలు జ్ఞాపికగాభా షాసత్కారం చేశారుఈ సందర్భంగా పాఠశాల స్థాయిలోపిల్లలకు పద్య పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పుస్తకాలు బహుమతులు అందజేశారు.

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

- కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరాహార దీక్షలో భాగంగా చిత్తూరు నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు గాని స్నానపు గదులుగాని లేనటువంటి పరిస్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 100కు పైగా ప్రభుత్వ హాస్టల్స్ ఉంటే దాదాపు 70 శాతం హాస్టల్లో పాతబడినటివి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్లో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులు ఉంటు న్నారు ఉదాహరణకు పలమనేరు పట్టణంలోని బీసీ హాస్టల్లో 260 మంది విద్యార్థులకు పైగా కేవలం 8 గదులలో మాత్రమే ఉంటు న్నారని తక్షణమే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ గదులు పెంచాలని విజ్ఞప్తిచేశారు.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో పనిచేస్తున్న ట్యూటర్లకు గత సంవత్సరం నుంచి జీతాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని తక్షణమే జీతాలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్స్లో ఖాళీగా ఉన్న వార్డెన్ ట్యూటర్ అటెండర్ కమాటి కుక్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యా హ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని తెలిపారు ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల జూనియర్ డిగ్రీ కేజీబీవీపీ గురుకుల మోడల్ స్కూల్లో విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర సిబ్బంది పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఇచ్చిన టువంటి హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ను ఏకం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.ఈ కార్యక్ర మం జిల్లా నాయకులు,షేక్‌బాబు, బాలాజీ,రిషి విద్యార్థులు పాల్గొన్నారు.

నాటు సారా, మత్తు పదార్థాల తయారీ నిషేధం

ఎర్రావారిపాలెం, బుచ్చేపల్లి అడవి ప్రాంతంలో పోలీసులు మెరుపు దాడులు

400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం

చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా మత్తు పదార్థాల తయారీకి ఉపక్రమిస్తే క్రిమినల్ కేసులు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి ఇన్చార్జ్ డిఎస్పి నరసింగప్ప పర్యవేక్షణలో ఎర్రావారిపాలెం ఎస్సై డివై స్వామీ తన సిబ్బందితో బుచ్చేపల్లి అటవీ ప్రాంతం.. నాటు సారా తయారీ కేంద్రాలపై జరిపిన ఆకస్మిక దాడులలో భాగంగా 400 లీటర్ల నాటు సారా ఊటను గుర్తించి, ధ్వంసం చేశారు. అసాంఘిక.. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే ఉద్దేశంతో చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా మత్తు పదార్థాల తయారీకి ఉపక్రమిస్తే, అట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు షీట్స్ కూడా ఓపెన్ చేస్తామని పదేపదే అతిక్రమిస్తే పీడీ- యాక్ట్ ప్రయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.మత్తు పదార్థాల తయారీ జిల్లాలో పూర్తిగా అరికట్టాలంటే జిల్లా ప్రజల సహకారం ఎంతైనా అవసరం.. బాధ్యత గల పౌరులుగా మీకు తెలిసిన సమాచారాన్ని పోలీస్ వారికి తిరుపతి జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 8099999977 కు లేదా డయల్ 100 కు గానీ తెలియజేసి మీరు కూడా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు... సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, ఖచ్చితమైన సమాచారం ఇచ్చిన వారికి రివార్డులను కూడా అందిస్తామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేయండి

- కమిషనర్ ఎన్. మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు అందించే ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో అన్ని విభాగాల అధికారులతో మీకోసం పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్ చేయాలన్నారు. వీలైనంత వరకు అర్జీదారుని సమస్యను పరిష్కరించేందుకు చూడాలని అన్నారు. కానీ పక్షంలో ఎందుకు పరిష్కారం కాలేదనే విషయాన్ని స్పష్టంగా వారికి తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం పిజిఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించిందని, సకాలంలో స్పందించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలో పేర్కొన్న అంశంలోని ప్రాధాన్యతను బట్టి ఒక్కొక్క అర్జీకి ఒక్కొక్క సమయం ఉంటుందని, ఆ సమయంలోపు పరిష్కరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్ణీత గడువు దాటకూడదని, నిర్ణీత గడువు దాటితే చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా ఒకటికి, రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని, ఏదైనా అదనపు సమాచారం అవసరమైతే అర్జీదారులని ఫోన్లో సంప్రదించి మాట్లాడాలన్నారు. కిందిస్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధానం ఇస్తే మళ్లీ రీ ఓపెన్ పోతాయని దానికి సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అర్జీదారునితో పరిష్కార మార్గాన్ని చర్చించడం, ఎంత సమయం పడుతుందో తెలియజేయడం వంటివి చేయడం వలన ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తెజ్ రెడ్డి, అదనపు కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, కె ఎల్ వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాస రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.